కడప జూన్ 6— కడప, ప్రొద్దుటూరు పురపాలక సంఘాలకు పన్నులకు వెబ్ స్టైపెండరీ అధికారులుగా స్టైపెండరీ మేజిస్ట్రేట్ కోర్టులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో మంజూరుచేస్తుందని లా, జైళ్ళ శాఖల మంత్రి శ్రీ అనిఫ్‌పాషా ఇక్కడ ఇక్కడ చెప్పారు. కడపలోని సబ్‌జైలు స్థాయిని ప్రభుత్వం జిల్లా జైలుగా పెంచుతుందని, రాష్ట్రంలోని సబ్‌జైళ్ళు జిల్లా జైళ్ళన్నింటిని జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ పరిపాలనాధికారంలోకి తీసుకువస్తారని కూడా మంత్రి చెప్పారు. ఆ విధంగా జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్లనాధ్యాలకు కొంత తగ్గుతుందని మంత్రి వివరించారు.

కమలాపురం పంచాయతీబోర్డు అధ్యక్షుడు, పట్టణాన్ని చేసిన సన్మానానికి సమాధానంగా చెబుతూ మున్సిఫ్ మేజిస్ట్రేట్ పదవి కాన్ని గుంటూరు, చిత్తూరు, కడప జిల్లాలలో ఇంతవరకు ప్రభుత్వం అమలుజరిపలేదన్నారు. ఈ జిల్లాలలో ఆ పదవికాన్ని అమలుజరిపినప్పుడు కమలాపురం పంచాయతీ కోరినట్లు అక్కడ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటుచేసే సంగతిని తప్పక పరిశీలిస్తానని మంత్రి శ్రీ అనిఫ్ పాషా అన్నారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఆర్. నీలకాంతయ్య అధ్యక్షతవహించారు. రాయచోటి శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ హనీఫ్, కమలాపురం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి.వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

హైదరాబాద్‌కు వచ్చిన డాక్టర్లు సర్వశ్రీ రంగనాథరావు, దశరథరామారెడ్డి, ఎం. నాగరాజారావు, వ్యాస నారాయణ్ పెక్కు వ్యాధులు గురించి ఉపన్యసించారు.

ఆపోలియేషన్ గౌరవ కార్యదర్శి డాక్టరు అల్లోపాథీ వైద్యాలు, వైద్యపరిజ్ఞానంతో సమావేశం ముగిసినది.

సంద్యాలలో భీమా ఏజెంట్లకు సన్మానం

సంద్యాల, జూన్ 6— ఎంత ఎక్కువ మొత్తాన్ని జీవితభీమా చేయించడానికి కాక, ఎంత ఎక్కువమంది ప్రజలను జీవితభీమా రక్షణ పరిధిలోకి తీసుకు రాగలిగాము నే దేశంలో భీమా ఏజెంట్లు కృషి చేయవలసి నది ఆంధ్రప్రదేశ్ జనరల్ మేనేజరు శ్రీ వి.వి. సుబ్బయ్య ఇటీవల స్థానిక జీవితభీమా శాఖ కార్యాలయంలో జరిగిన భీమాఏజంట్లసదస్సులో, 1974-75లో అత్యధికంగా భీమా వ్యాపారం చేసిన ఏజంట్లు సన్మాన సభలో అభినందించారు.

సభకు సంద్యాల జీవిత భీమా శాఖ కార్యాలయం శాఖాధిపతి శ్రీ ఎం.ఎస్. ఆదార్య అధ్యక్షత వహించారు. సహాయ అధిపతి శ్రీ ఎస్. టి. వి. ఎస్. గుప్తా స్వాగతం పలికారు.

గత సంవత్సరం అయిదు లక్షల రూపాయలకుపైగా వ్యాపారం చేసిన ఏజంట్లను శ్రీ వి.వి. సుబ్బయ్య సత్కరించారు.

గత ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల రూపాయల వ్యాపారంచేసిన డెవలప్‌మెంట్ అధికారుల అత్యగ్రతకు చెందిన శ్రీ జి. నారాయణరావును, మార్కాపురానికి చెందిన శ్రీ కె. రాజమోహనరావును ఈ సందర్భంగా సత్కరించారు.

సభకు జీవితభీమా ఏజంట్లు శ్రీ గ్రంథం వెంకటరెడ్డి, శ్రీ కె.సి. హెచ్. వెంకటసుబ్బయ్య కూడా మాట్లాడారు. జీవిత భీమా సీనియర్ శ్రీ ఎం. రామసుబ్బారెడ్డి వందన వాదకంతో సభ జయప్రదంగా ముగిసినది.



నల్లగొండ జిల్లా హుజూరునగర్ సహకార రైసుమిల్లు ఆవరణలో భద్రత లేకుండా చేలాది బస్తాల ఆహారధాన్యాలను వుంచినందున, నష్టపోయినవాటిని ఈ ఫొటోలో చూడవచ్చు

లెవీ రూపంలో సేకరించిన ధాన్యంపట్ల అధికారుల అశ్రద్ధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగర్, జూన్ 6— నల్లగొండజిల్లా హుజూరునగర్ తాలూకాలో లెవీరూపంలో వసూలుఅవుతున్న ఆహార ధాన్యాలను పరిరక్షణపద్ధతిలో భద్రపరచ వలసిన చేలాది బస్తాలు దెబ్బతింటున్నాయి.

ఎండకు ఎండి, వానకు తడుస్తూ నిరుపయోగమైన స్థితికి గురిఅవుతున్నా.

ఆహార ధాన్యాలను భద్రపరచడంలో ప్రభుత్వం చూపుతున్న అలక్ష్యానికి నిదర్శనం వాటిని తరిలిస్తున్న రైతాంగం ఏవగించుకుంటున్నారు.

రైతుల నుంచి కర్కశంగా వసూలు చేస్తున్న ధాన్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ధోరణి. వందలాది బస్తాలు తడిసి మొక్క మొలవడం ప్రజానీకంలో అసహనాన్ని సృష్టిస్తున్నది.

కొన్నిచోట్ల కట్టి వున్న బస్తాలలో నాటుగిన ఎండు పరుగు తమపిస్తున్నది.

ఎలకలు కొన్ని బస్తాలను చెడగొడుతున్నాయి.

చెడిపోయి ధాన్యాన్ని ఎండబెట్టడం కాని, దాగుబేయడం కాని చేయడంలేదు.

కనీసం పరదా చేసి ప్లాస్టిక్ పరదాలను సమకూర్చి బస్తాలు మీద తడిసి భద్రతా ధాన్యాలను రైతాంగ పోషణంతో ప్రజలు విస్తుపోతున్నారు.

రాయలసీమ ప్రాంతంలో మహిళలకు పాలిటెక్నిక్

త్వరలో ఏర్పాటుకు ముఖ్యమంత్రి సమ్మతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జూన్ 6—తిరుపతి పద్మావతీ విద్యాలయ ప్రాంతంలో మహిళా పాలిటెక్నిక్‌ను ఏర్పాటుచేయాలనైతే వెంటనే ఉత్తర్వులు గైకొనగలనని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు.

నెల్లూరుజిల్లా పర్యటన ముగించుకొని విన్న రాజధానికి వెళ్ళేముందు ముఖ్యమంత్రి ఈ హామీ ఇచ్చారు.

రాయలసీమలో మహిళా పాలిటెక్నిక్ లేకపోవడం వల్ల, ఆయా ప్రాంతాల పత్రికలు ప్రచారం ఇతర ప్రాంతాలు పాలిటెక్నిక్‌లలో సీట్లు దొరకక ఈ ప్రాంతపు బాలికలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను వివరించారు ముఖ్యమంత్రి దృష్టికి తేగా ఆయన ఈ హామీ ఇచ్చి, ఈ పాలిటెక్నిక్‌కు విధులను సమకూర్చే విషయంలో టి. టి. డి. అధికారులతో తర్జనభర్జనలు జరుపగలనని కూడా అన్నారు.

ముఖ్యమంత్రి ఈ నెల 15వ తేదీన చిరంజీవి నగర్‌లో జరిగే చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేటి ప్రసంగిస్తారు. ఈ నెల 30వ తేదీన చిత్తూరు సహకార ఉద్యోగ స్థాపకి కలుస్తారని చెప్తారు.

తిరుపతి జనరల్ ఆస్పత్రిలో ఏర్పడిన మందిపిటి కొరత విషయాన్ని కన్న వచ్చిన వెంటనే ప్రముఖుల తన దృష్టికి తేగా ఈ విషయంలో అన్ని ఏర్పాట్లు జరుగగలవని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఈ విషయాన్ని వెంటనే పరిశీలించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

చిత్తూరు, కుప్పంలో అగ్నిప్రమాద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి అయిదేసి వేల రూపాయలను అందచేశారు.

తన పర్యటన సందర్భంగా వచ్చిన పత్రికా విలేకరులతో బృందం ప్రమాదానికి గురయి నందుకు ఆయన తన సానుభూతిని వ్యక్తం చేశారు.

శాసనసభ్యులు శ్రీ అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీ దాస్, మాజీ శాసనసభ్యులు శ్రీ బాదమువిరెడ్డి, శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ గోపాల నాయుడు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రామస్వామిరెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రిని విన్న కలుసుకున్నారు.

'పలకల పరిశ్రమకు ప్రోత్సాహం'

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జూన్ 6—పలకల పరిశ్రమ అభివృద్ధికి కావలసిన సౌకర్యాలన్నింటిని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేయాలని, అదనంగా పలకలను కేటాయించడంద్వారా శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో పూర్తి చెయ్యాలని పార్లమెంటుసభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఇటీవల ఇక్కడ అన్నారు.

మార్కాపురం పలకల పరిశ్రమ యజమానులు చేసిన సన్మానానికి సమాధానంగా శ్రీ వెంకటసుబ్బయ్య పైవిధంగా అన్నారు. సభకు శ్రీ పి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

చిన్న, పెద్దవి మొత్తం 132 ప్రాజెక్టులు నిలిచిపోయింది కాంట్రాక్టర్లకు గడువు దాగామ త్వరగా పరిష్కారంచేసుకోవాలని, ఈ రంగాలలో పక్షపాతం అలవర్చుకున్న కొద్దీ వాటి నిర్మాణం ఖర్చు ఇంకా పెరుగుతుందని శ్రీ వెంకటసుబ్బయ్య తమ ప్రసంగంలో వివరించారు.

పలకలను రవాణాచేయడానికి ఏలుగా దారిన్ని వ్యాగన్‌లను సప్లయిచేయాలని, తరచు విద్యుత్ సప్లయి ఆగిపోకుండా శ్రద్ధ వహించడం అవసరమనికూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య పలకల పరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసిస్తూ కొనసాగుతున్నారు శ్రీ నారపరెడ్డి, జిల్లా పరిషత్ వైస్-చైర్మన్ శ్రీ భాస్కరరెడ్డి, వై. నారింకయ్య ప్రసంగించారు.

శ్రీశైలం మూడు కొత్త పరిశ్రమలు స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సులను మంజూరు చేసినట్టు కొట్టాయం వార్త.

పుత్తూరు చేరువలోని కైలాసనాథ కొన జలపాతం

యాత్రా కేంద్రంగా అభివృద్ధిచేసే సంకల్పం

చిత్తూరు, జూన్ 6—చిత్తూరు-మద్రాసు రోడ్ మీద పుత్తూరుకు 12 కిలోమీటర్ల దూరంలోని, నిర్మానుష్యమైన అడవి కైలాసనాథ కోన జలపాతం అమితమైనదని సుందరమైన రాష్ట్రంలో నుంచి కూడా వేలాది యాత్రికులను ఆకర్షిస్తున్నది.

110 అడుగుల ఎత్తునుంచి ఆకుపచ్చటి వృక్షాల మధ్య పడుతున్న ఈ జలపాతం చిత్తూరుకు పశ్చిమాన ఉన్న ఈ జలపాతం ఇటీవల ఇక్కడి ప్రజానీకాలు కలవరపెడుతూ అధికప్రాయం వున్నది.

అప్పుడప్పుడు కలిగించే ప్రకృతి దృశ్యాలున్న కారణాలను, ముఖ్యంగా అక్కడికి వెళ్ళేటప్పుడు కనుక ఆ జలపాతాన్ని టూరిస్టు కేంద్రంగా అభివృద్ధిచేసే సంకల్పం ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

యాత్రా పరిక్షేత్రం డైరెక్టరు శ్రీ మహారాజ్‌కిరన్, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారిని వెంట పెట్టుకుని ఇటీవల అక్కడికి వెళ్ళి వచ్చారు. యాత్రా కేంద్రంగా దాన్ని అభివృద్ధిచేసే అవకాశాన్ని వారు పరిశీలించారు.

అక్కడి ఒక అతిథి గృహాన్ని, మంచి పాన్ని విస్తరించుకుంటున్నారు.

పడమానుగ్రామంలో ధాన్యాలస్వాధీనం

మహబూబ్‌నగర్, జూన్ 6— నిరసన సప్లయిస్ శాఖ ప్రత్యేక తహసీల్దారు శ్రీ ఎం. బాలయ్య, డిప్యూటీ తహసీల్దారు శ్రీ రామారావు వారి కర్నూలు శాఖాధికారి పడ్డమాను గ్రామంలో శ్రీ పి.హెచ్. బుచ్చయ్య, కె. శంకరయ్య కిరాణా దుకాణాల నుంచి 177 బస్తాల ధాన్యం, 19 క్వింటాళ్ళ పిండి, 3 క్వింటాళ్ళ రాగులు స్వాధీనం చేసుకున్నారు. ఆహార ధాన్యాల నిలువలకు సిద్ధంగా ఆ ఆహార ధాన్యాలను ఆ వర్తకులు దాచి పెట్టారు. అధికారులు వాటిని వారి కర్నూలు వర్తకాల మార్కెటింగ్ సొసైటీకి ఇచ్చారు.

కాకినాడలో మెహర్ శరణాలయానికి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జూన్ 6— ఇండియాలో వృద్ధులకు రాజకీయాలు చాలా ఆసక్తిగా తయారయాయని, మన దేశ కేంద్రం వంటి నైతిక సంస్థలు వాటిని కుదురుగా చూపించాయని, ప్రజలను నైతిక, సత్ప్రవర్తన వైపు నడిపించవలసిన బాధ్యత కలదని ఆంధ్రలో జయప్రకాశ్ ఉద్యమం కన్వీనరు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడి ఉద్ఘాటించారు. అవతార్ మెహర్‌బాబా శరణాలయానికి శంకుస్థాపన సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ విశ్వనాథం పై విధంగా ఉద్ఘాటించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్.ఆర్. అప్పారావు సభకు ప్రారంభిస్తూ, అవతార్ మెహర్‌బాబా తమ కలను మన్నించినందుకు తనకు కలిగిన ఆనందాన్ని వివరించారు.

మాజీ ప్రధానంలో మెహర్‌బాబా కీర్తించారు. మండపేట నివాసి శ్రీ పుత్తుకాయల ఎర్రాజు మెహర్ శరణాలయానికి శంకుస్థాపన చేశారు.

శ్రీ కె.సి. సుబ్రహ్మణ్యం మెహర్ ప్రార్థనలు జరిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రీడరు శ్రీ వి.వి. నాయుడు ప్రసంగించారు.

ఈ సందర్భంగా పూర్వపు బాలాంత్రపు వత్సలానాయణరావు-ఇర్వుటి స్వామి వత్సల ప్రకాష్ ఉదాహరణ 71 వ జన్మదినోత్సవం జరిగింది.

విజయవాడ ఆకాశవాణి డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు, ప్రముఖ కవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీ కొప్పర్తి లింగరాజు ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో 'బుద్ధాలయం'కు శంకుస్థాపన

మంత్రి శ్రీ మహేంద్రనాథ్‌చే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— మహబూబ్‌నగర్ జిల్లా పిల్లలమర్రిలో "బుద్ధాలయం"కు మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ మహేంద్రనాథ్ ఈ నెల వల్లు శంకుస్థాపన చేశారు.

ఈ దేవాలయం నిర్మాణానికి అహ్లాదం కలిగించే ప్రకృతి దృశ్యాలున్న స్థలాన్ని ఎంచుకున్నందుకు అధికారులను మంత్రి ప్రశంసించారు.

పిల్లలమర్రిలో నిర్మిస్తున్న పూలవనం శాఖ మ్యూజియమును మంత్రికి జిల్లా కలెక్టరు శ్రీ కె.వి. వాంఖెడే చూపించారు.

ఆ గ్రామంలో శివాలయానికి కూడా మంత్రి శంకుస్థాపన చేశారు.

ఆ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె.కె. రెడ్డి, ప్రభృతులు వచ్చారు.

నల్గొండ జిల్లాలో 1,20,200 హెక్టార్లలో అధిక రాలుబడి సాగు

జిలా కలెక్టరు వివరణ

నల్గొండ, జూన్ 6—నల్గొండ జిల్లాలో 1,20,200 హెక్టార్లలో అధిక రాలుబడి వరి సంగడాలను వేయాలని నిర్ణయించామని ఇటీవల జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీ పి.వి. పరియమ్మ వివరించారు.

6,160 మెట్రిక్ టన్నుల విత్తనాలను, 6,412 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను పంపిణీచేశారని ఆయన జిల్లాలోని రాయితీ ఆఫీస్ వద్ద కాలానికి కొలాబాదు సంతృప్తికరంగా ఉన్నదన్నారు. 1974-75లో చిన్న పిటిసన్లు అభివృద్ధి కార్యక్రమానికి 4,40,000 రూపాయలను మంజూరు చేశారనీ కలెక్టరు చెప్పారు.

వ్యయం ఉపాధికల్పన పథకాన్ని సంగతి ప్రస్తావించింది. ఇంతవరకు 68.14 లక్షల రూపాయలు ఖర్చయ్యే 418 పథకాలను పంపిణీచేశారని జిలా కలెక్టరు వివరించారు.

రసాయనిక ఎరువులను విస్తృతంగా వాడడానికి జిల్లాలోని వివిధ మండలాలకు స్వల్పకాలిక ఋణాలుగా ఇవ్వడానికి 18.40 లక్షల రూపాయలను ఈ సమావేశంలో మంజూరుచేశారు. గ్రామ పంచాయితీ సమ్మేళన సమాజ కార్యక్రమాన్ని రెండిన స్థాయి సంఘం సమీక్షించింది.

అసిఫాబాద్‌లో మంచినీటి సమస్య

గొట్టాలు నదిలో కొట్టుకుపోయిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అసిఫాబాద్, జూన్ 6— అసిఫాబాద్ వాటర్ వర్క్స్ శాఖలకు చెందిన గొట్టాలు నదిలో కొట్టుకుపోయాయి. దీనికి శాశ్వత పరిష్కారాన్ని అధికారులు రూపొందించవలసి వుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మంచినీటి సమస్య ఎదురైనప్పటినుంచి ఈ పట్టణ పౌరులకు అసౌకర్యంగానే ఉన్నది. ఈ గొట్టాలు దాలాపాన్లు దెబ్బతిన్నాయి. కాని, వీటిని గురించి అధికారులు శ్రద్ధ వహించలేదు.

ఈ మంచినీటి సమస్యపై పత్రికా వివరణ మంచిని ఈ నెల 26వ తేదీ అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇంతవరకు వాడుకుండా వున్న బావులలోని నీరు మనుషులు తాగడానికి పనికిరాదు.

నీటి ఎద్దడివల్ల అంటువ్యాధులు ప్రబలకుండా కాపాడుకోవడానికి ఈ మంచినీటి సమస్యను పరిష్కారానికి పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని అసిఫాబాద్ పౌరులు అధికారులు జిల్లా కలెక్టర్ వద్ద కార్యకర్తలు శ్రీ వి. నరసయ్య అర్థిస్తున్నారు.

కొల్లాపూర్ సమితి సమావేశం

మహబూబ్‌నగర్, జూన్ 6—కొల్లాపూరి పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. సమితి ప్రెసిడెంటు శ్రీ బాలస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశం, సమితిలోని 23 పంచాయతీల 74-75 బడ్జెట్ అంచనాలను ఆమోదించింది. ఈ ఏడాది 74 400 రూపాయల ఇంటిపన్నులు సమితిలో వసూలు చేశారు.

కొల్లాపూర్ (గ్రామం) నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలైనట్టు సర్పంచారి శ్రీ కె. కృష్ణదాసి చెప్పారు.

తీమకుంట, రంగ్లదిన్నె గ్రామాలలో రెండు మహిళా మండలాల భవనాల నిర్మాణం బాలి సమావేశం తీర్మానించింది.

మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రకటనపై మందస సమితి అధ్యక్షుని విమర్శ

మందస, జూన్ 6— మందస పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మజ్జి బాలాయణరావు ఈ క్రింది విధంగా ప్రకటన చేశారు.

"గౌరవనీయులైన మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసుపై హత్యా ప్రయత్నాన్ని ఖండిస్తున్నాను. అయితే ఆయన మందస పంచాయితీ సమితికి సంబంధించి చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితమైనవి కాబట్టి దూరమైనవి.

"మందస సమితికి జిల్లా కలెక్టరు, పంచాయతీరాజ్ శాఖ ఉపకార్యదర్శి వెంట వచ్చారని, సమితి గుమస్తాలు రికార్డులు దాచుకోవడానికి ప్రయత్నించారని, అక్కడ పెద్దఎత్తున పోరును బందోబస్తు ఏర్పాటు జరిగిందని శ్రీ దాసు చేసిన ప్రకటనలో యథార్థం లేదు.

"పంచాయతీరాజ్ ఉపకార్యదర్శి వెంట జిల్లా కలెక్టరు రాలేదు. అక్కడ ఒక్క పోలీసు కూడా కనపడలేదు.

"పంచాయతీరాజ్ మంత్రి ఆదేశం మేరకు నేను వచ్చినట్టిది. కొన్ని ఆరోపణల గురించి దర్యాప్తు చెయ్యాలని ఉపకార్యదర్శి అనగా, నేను లేకపోయిన దర్యాప్తు చెయ్యమని చేసే అన్నాను.

"ఒక రూపాయల విలువైన కలప హామ్మాగిరి అడవేం రూపాయలకు అమ్మినట్లుగా మంత్రిచేసిన ఆరోపణ కలకలతో కూడినట్టిది. కేవలం పుకారు మాత్రమే.

"ఈ విషయంలో అధికారులు మూడేసార్లుగా ఎలాంటి దర్యాప్తు జరిపారు, దానికి వ్యక్తిగతంగా దాని ఎట్టి సంబంధం లేదు: అధికారులు జరిపిన దర్యాప్తులో ఈ ఆరోపణలు అర్థంలేని లేదిండు.

"ఉపకార్యదర్శి కొందరు గుమస్తాలను పత్రికలకు కొన్ని ప్రకటనలు తీసికున్నారు.

"మంత్రి దురాలోచన గురించి పార్టీ వ్యతిరేక చర్యలనురించి, అవిశ్వాస తీర్మానం పార్టీ బాయకులకు గల మూడేళ్ళుగా చెబుతూనే వున్నాడు. అయితే ఆయనకు నే నెప్పుడు ఎత్తకధ్వాలాగాని, బహిరంగంగాని అవమానాలు చేయలేదు.

"జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కోశాధికారిగా, మందస సమితి అధ్యక్షుడిగా నన్ను పదిమందికి తొలగించాలని శ్రీ లక్ష్మణదాసు దాలాకాలంగా ప్రయత్నిస్తున్నాడు.

"నేను కోశాధికారిగావున్న ఆ కోఆపరేటివ్ సొసైటీకి శ్రీ లక్ష్మణదాసు అధ్యక్షుడు సొసైటీకి 13 లక్షల రూపాయల నష్టం రావడానికి ఆయనే ప్రధాన కారకుడు.

"శ్రీ లక్ష్మణదాసు పెక్కుసార్లు నా సమితి ముందు తెలియపరకుండా పద్నాలుగు రాకీయ వ్యక్తిగతులతో రహస్య సమావేశాలు జరిపారు. వారిలో ఉగ్రవాదులు కూడా వున్నారు. వారికి వాటి ఆయుధాలను గొల్పాడు. అయితే అన్యాయాలలో ఆయన విఫలం చెందారు.

"ఇంకా ఎన్నో విషయాలు పార్టీ బాయకులకు శ్రీ దాసుగురించి చెప్పాను. వారు వార్టి బాయకత్వంపై ఆధారం వుంది. అవన్నీ ఈ దశలో నేను బహిరంగంగా తెలపాలని కోరడంలేదు."

"హైకోర్టు న్యాయమూర్తి ద్వారా విచారణ జరిపించాలని శ్రీ లక్ష్మణదాసు కోరడం పంతొమ్మిదవదిగా. ఈ అరోపణలు నిష్పాక్షికంగా న్యాయవిచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని నేనుకూడా కోరుతున్నాను. మంత్రి శ్రీ లక్ష్మణదాసుపై నేను ముఖ్యమంత్రికి, ఇరవైఐదు లోగిన ఎనిమిది అరోపణలగురించి కూడా దర్యాప్తు జరగాలి. ఈ దర్యాప్తు ప్రారంభం కావడానికి ముందు నేనేనికి రాజీనామా చెయడానికి సిద్ధంగా వున్నాను. శ్రీ లక్ష్మణదాసు కూడా మంత్రిపదవికి మాత్రమే కాక, అసెంబ్లీ సభ్యత్వానికి కూడా రాజీనామా చెయాలని కోరుతున్నారు."

సూర్యాపేట తాలూకా తాపీ పనివారి సంఘం వార్షికోత్సవం

సూర్యాపేట, జూన్ 6— సూర్యాపేట తాలూకా తాపీపనివారి సంఘం ప్రథమ వార్షిక సమావేశం శ్రీ నాగమళ్ళ సామ్యూల్ అధ్యక్షతన ఈ నెలమొదటి తేదీన జరిగింది. పరిసర గ్రామాల నుంచి సుమారు 800 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు.

కార్మిక సంఘాల చట్టాన్ని తాపీపని వారికి కూడా వర్తింపచేయవలసిందిగాను, తాపీపనివారికి విశేష సౌకర్యాలను కల్పించవలసిందిగాను, పూరిపాకల చట్టాన్ని అమలుజరిపిన తరువాత లభించే అదనపు భూములను తాపీ పనివారికి ఇవ్వవలసిందిగాను, వారి పిల్లలకు ఎద్దు పాఠశాలలను ఏర్పాటుచేయవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

సభ్యులపై పన్నులు: దినదిన వినిమయంగా పెరిగిపోతున్నాయి కనుక ఇప్పటికంటే ఎక్కువ కూలీని సమకూరేలాగున సమావేశంలో ఎకగ్రీవంగా తీర్మానించారు.

కొత్త సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నికయ్యారు:

అధ్యక్షులు: శ్రీ నాగమళ్ళ సామ్యూల్, ఉపాధ్యక్షులు: శ్రీ దారవి వెంకటనాయుడు, ప్రధాన కార్యదర్శి-శ్రీ వి. స్వామిమాదిరాజ్, సహాయకార్యదర్శి-శ్రీ కటారి రాజాయణ, కోశాధికారి-శ్రీ వి. వీరకంతం.

15 గురు సభ్యుల కార్యవర్గం కూడా ఎన్నికయింది. శ్రీ వి. వీరకంతం వందన సమర్పణ చేశారు.

UPSC

Advt. No. 23

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS :

1. One Dir (Data Processing), UPSC, New Delhi (*Post temp likely to continue indef*).
Pay: Rs. 1500-50-1800. Age: 45 yrs. EQ: Master's deg in Stats or Maths or Operations Res or deg in Computer Sc. 18 yrs exp of working on a Unit Record Data Processing System of which 5 yrs exp in ping & admin work on such a system in a Govt office, recog res instns, semi-Govt undertakings or business concerns of repute.
Posts at S. Nos. 2 to 5 in the DGE&T, Labour Min.

2. One Tech Offer (Medical Elecons) (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: 35 yrs. EQ: (i) Deg in Elecons/Elect/Instrumentation Engg or a Master's deg in Bio-Physics with Elecons as a special subject. (ii) 1 yr exp in servicing & maintenance of Medical Elecon Instrumentation systems in a recog hospital/tech instn subsequent to graduation. *OR* (i) Dip in Elecons/Elect/Instrumentation Engg or Medical Equipment Tech from a recog Univ/Board of Tech Education. (ii) 3 yrs exp in servicing and maintenance of Medical Elecon Instrumentation systems in recog hospital/tech instn subsequent to obtaining the Dip.

3. One Tech Offer (T.V.) (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: 35 yrs. EQ: (i) Deg in Elecon/Telecom/Elect Communication Engg or a Master of Sc deg in Physics with Wireless as special subject. (ii) 1 yr exp in the field of T.V. in a factory or in a maintenance orgn subsequent to graduation. *OR* (i) Dip in Radio & T.V./Elecons/Telecom/Elect Communication Engg from recog Univ/Board of Tech Education. (ii) 3 yrs exp in the field of T.V. in a factory or in a maintenance orgn subsequent to obtaining the Dip.

4. One Tech Offer (Farm Machinery) (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). Age: 35 yrs. EQ: (i) Deg in Agri Engg/Auto Engg/Mech Engg. (ii) 1 yr exp in the operation & maintenance of farm machinery in a reputed orgn subsequent to graduation. *OR* (i) Dip in Agri Engg/Auto Engg/Mech Engg. (ii) 3 yrs exp in the operation & maintenance of farm machinery in a reputed org

కేంద్రోద్యోగుల డి. ఎ. చెల్లింపు సమస్య

ఈ నెల 11 న ప్రభుత్వంలో రెండవ దఫా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 6— కేంద్ర ప్రభుత్వోద్యోగులకు డి.ఎ. చెల్లింపుకు సంబంధించి, పరస్పర సంప్రతింపుల యంత్రాంగం క్రింద రెండవ దఫా చర్చలు ఈ నెల 11వ తేదీన ఇక్కడ జరుగుతాయి.

గత పిబ్రవరినుండి బకాయి వున్న కరవుభత్యం అయిదవ వాయిదాను వారి చెల్లించాలని సమితిలో ఆంధ్రోన్న ప్రారంభించారని శ్రీ ఎస్. ఎం. లతీఫ్ భారతీయులు నిర్వహణం గైకొన్న దృష్ట్యా, జరగబోయే చర్చలకు అంత ప్రాధాన్యత వున్నట్టు జె. సి. ఎం. విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నది.

ఇటలీలో ప్రపంచ సంస్కృత మహాసభ

మద్రాసు జూన్ 6— ద్వితీయ అంతర్జాతీయ సంస్కృత మహాసభ జూన్ తొమ్మిది నుంచి 15 వ తేదీ వరకు ఇటలీలో జరుగుతుంది. అంతర్జాతీయ సంస్కృత అధ్యయన సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎ. రామన్ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

వర్గీకృత ప్రకటనలు

పోయినది

రి. 2.6.75 న నా గేదె పోయినది. వివరంలో వాటాలు, కొమ్ములు చెక్కినవి. నెల్లూరులోగాని పుదూరు 5 ఊరు. 8 నెలల దూడ. తోకచుట్ట క్రింద మడిపిన జడితో కలదు. దొరికినచో ఈ క్రింద చిరునామాకు తెలుపగోరిదను. ఇట్లు,

కొడాలి రంగారావు,
తెలుగురావు పాలెం,
శ్రీకాకుళం పోస్టు

ప్రకటన

అత్యావసరం కిల్బర్నీ మిషన్ చే నిర్వహింపబడుచున్న యస్.కె.వి.యస్. ఓరియంటల్ హైస్కూలు, మంగళగిరి, (గుంటూరుజిల్లా) పై హైస్కూలునందు ఏవి చేయుటకు ఒక గ్రేడ్ 11 పంచెస్థాయి పండిట్ పోస్టుకు అర్హతగల వారిచుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ది. 11-6-75 లోగా పంపగలరు. ది. 12-6-75 న ఇంటర్వ్యూ గం. 11-00 లకు నిర్వహించబడును. ఇంటర్వ్యూకు సొంత ఖర్చులతో ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావలయును. దరఖాస్తు కాపీ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఓరియంటల్ స్కూల్స్, విజయవాడ వారికి పంపవలయును.

ఇట్లు
ఆంధ్రప్రదేశ్ నాటువైద్యులు
ప్రెసిడెంటు మరియు కరస్పాండెంటు
మంగళగిరి. ది. 5-6-75

ప్రకటన

మా క్లయింటు పశ్చిమ విజయవాడ గ్రామ కాపు రామ్మడు పాటిబండ్ల సుబ్బారావుగారి కుమార్తె విజయకుమారి స్టోరు అయినందున గార్డియన్ తల్లి లక్ష్మీనరసమ్మగారి పిల్లి పంజా ఆస్తి పొందు స్థోమతలు తెలియజేయునది ఏమనగా మా క్లయింటు తండ్రి దురదృష్టవశాత్తు ఋణము చేసినందున మా క్లయింటు కుటుంబము కాలూరు గ్రామము నిర్మించిన పదను ఋణముల తీర్మానించగా మా క్లయింటు తండ్రి శ్రీ ఇదుకలపాటి బుచ్చయ్యగారి కుమార్తు కోటేశ్వరరావుగారి పేర ప్రాసి ఇచ్చిన ది. 4-3-1969 నాటిగల ప్రామిసరీనోటు వారికి మాత్రము మిగిలియున్నది. ఇతరత్రా వారికి యేమియు లేవు. ఇకముందు మా క్లయింటు తండ్రికి యెవరైనా వారికి లేదా ఎడల పదను వారికి మా క్లయింటును యెవ్విధముగను బైండు చేయరు.

విజయవాడ 6.6.1975 } అన్నే వెంకటరత్నం అడ్వకేటు

టెండరు నోటీసు

ది. గిరిజన రిజర్వు పుల్సర్సు కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ నెం. Z 312 నిడదవోలు నగర్ : : నరసరావుపేట

వారికి కావలసిన పది గూడ రిజిస్టరు హిందు కంపెనీ ఒరిజినల్ నామూనాలతో డివిజన్ కంపెనీ పేరు జ్యూలరీతో నరసరావుపేటలో మా సంఘం అనేకు పని చేసి వారి ఇచ్చుటకుగాను సీలు టెండర్లు ది. 20-6-75 న రోజు సాయంత్రము 5.00 గంటలకు డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసరుగారికి. నరసరావుపేట చేసిన వెంటనే వారు చదువుతారు. పదకు పెట్టబడ్డ అన్ని రోజులు సాయంత్రం గం. 5-30 నిలకు నరసరావుపేట డివిజనల్ కో ఆపరేటివ్ ఆఫీసరుగారిచే పదువబడి కొనేటను వారించి ఆర్డరు ఇవ్వబడును.

ఇట్లు,
(సం) కుమార్ ఆనందంప్రసాద్
ప్రెసిడెంటు. ది గిరిజన రిజర్వు పుల్సర్సు కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ నెం. Z 312 నిడదవోలు నగర్ నరసరావుపేట

వైజ్ఞానిక రంగంలో భారతదేశం ప్రగతి

కాంగ్రెసు అనుసరిస్తున్న శాస్త్రీయ విధానాల ఫలితమేనని శ్రీ చవాన్ వ్యాఖ్యానం

బరోడా జూన్ 6— గత 20 సంవత్సరాలలో వైజ్ఞానిక రంగంలో మన దేశం ఎంతో ప్రగతిని సాధించింది. మన కొత్త పేత్తడి ప్రతిభ, దేశ సమస్యల పరిష్కారానికై కాంగ్రెసు పార్టి అనుసరిస్తున్న శాస్త్రీయ దృక్పథం ఈ అభివృద్ధికి కారణమని సదరంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ పేర్కొన్నారు.

నిన్న ఇక్కడ ఒక విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ఆ వివరాలు వివరించడానికి ఇక్కడకు రాలేనని, ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి తత్పరతతో నిర్దిష్ట ప్రణాళికతో శ్రమిస్తున్న కాంగ్రెసు పార్టి విధానాలను వివరించడానికే మాత్రమే వచ్చానని ఆయన అన్నారు.

మనకు సహజ సంపదలు అపారంగా వున్నాయని, శాస్త్రీయ దృక్పథంతో వనరులను అభివృద్ధి చేసుకొని పాశ్చాత్య దేశాలు సంపన్నతను సాధించాయని, భారతదేశం కూడా అదే విధానాన్ని అనుసరిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రతిభా సంపన్నులైన మన కొత్త పేత్తడి మిగిలిన దేశాలతో సమానంగా మనం పోటీపడ్డానికి తోడ్పడుతుందని నేను పూర్తి విశ్వాసం కలవున్నదని శ్రీ చవాన్ అన్నారు.

ఇటీవలి కాలంలో మన దేశం గణనీయమైన అభివృద్ధిని సాధించినప్పుడు విషయాన్ని విస్మరించరాదని ఆయన స్పష్టం చేశారు.

నిన్న వరంగల్లో శ్రీ చవాన్ ప్రసంగించిన రెండు పథకాల శంకుస్థాపనకు తొందరపడి యువకులు ప్రయత్నించారు. అయితే, నిర్వాహకులు వెంటనే పరిస్థితి నదుపుబాటుచేయడంతో పరిస్థితి ప్రశాంతంగా ముగిశాయి.

ప్రధాని సభలో అల్లరికి ప్రయత్నం

నిన్న నాయుంతం ప్రధాని ప్రసంగించిన ఒకచోట కొందరు ప్రేక్షకులు అడ్డుపడి, కూర్చుండి మొదలైన వస్తువులద్వారా సభను భగ్నంచేయడానికి ప్రయత్నించారు. ఒకఘటనలో కాంగ్రెసు వలంటీర్లకు, వీరికి మధ్య స్వల్పమైన ఘర్షణ కూడా జరిగింది. అయితే, పోలీసులు జోక్యం కల్గించుకొని పరిస్థితిని సద్దుబాటు చేశారు.

ప్రధాని బిజ్జి

నిన్న వరంగల్లో ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి ప్రసంగిస్తూ గుజరాత్ కు పట్టిన మైన సుస్థిరమైన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగల శక్తి కాంగ్రెసుకు మాత్రమే వుందని. అందువల్ల తమ పక్షాన్ని హెచ్చు మెజారిటీతో గెల్పించాలని విజ్ఞప్తి చేశారు.

1972 ఎన్నికల అనంతరం కాంగ్రెసు సుస్థిరమైన ప్రభుత్వాన్ని ప్రసాదించలేక పోయిందన్న విమర్శను ప్రధాని జవాబిస్తూ కొందరి చిత్తశుద్ధిని శంకించింది. వారిని పార్టీలో చేర్చుకోడానికి అంగీకరించడం అన్నయినదని అంగీకరించారు. ఇటు వంటి వారి తర్వాత ఫలితంగానే మంత్రివర్గ సుస్థిరతకు భంగం కలిగిందని ఆమె అన్నారు.

ఫ్లంటు అభ్యర్థి మృతి

విరమగామ్, జూన్ 6— జనతా ప్రభుత్వ (సంస్థాకాంగ్రెసు) అభ్యర్థి శ్రీ గోపాలదాస్ హరిదాస్ పటేల్ నిన్న సాయంత్రం హఠాత్తుగా గుండెపోటువచ్చి మరణించారు. ఆయన రాష్ట్ర శాసనసభకు విరమగామ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన మాజీ శాసనసభ్యులు. నిరంగం కాలూరా పంచాయతీ మాజీ అధ్యక్షులు.

శ్రీలంక ఉద్యోగాలలో సమాన అవకాశాలు వేతనాలకై శాసనం

పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 6— శ్రీలంక ఉద్యోగాలలో "సమానమైన అవకాశాలు, వేతనాలు అందించవలసినదుకై అంతర్జాతీయ మహిళా సంవత్సర కాలంలో ప్రభుత్వం శాసనం చేయుటలదని కేంద్ర కార్మిక మంత్రి కె. వి. రమణారెడ్డి మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయంలో బిల్లును పార్లమెంటు రానున్న సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందని ఆయన ప్రకటించారు.

శ్రీకాశవాణి

ఆదివారం, జూన్ 8

విజయవాడ

ఉ॥ 6.05 భక్తిరంజని. 7.15 అమరవాణి సంస్కృతకార్యక్రమం. 7.30 వార్తలు. 7.35 ఆరోగ్యం. 7.40 హిందీ పాఠం. 8.20 బొమ్మరిల్లు. 9.10 మందర పల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్. మా॥ 11.45 చిత్రతరంగిణి. 12.00 దర్శనం దేవాలయం. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.20 చిత్రతరంగిణి. 1.30 రంగవలి. 2.10 దాసరి కృష్ణమూర్తి: గాత్రం 3.00 వార్తలు. సా॥ 5.30 హైదరాబాదు వార్తలు 6.20 కబుర్లు. 6.30 యువవాణి 7.15 లలితగీతాలు. 7.45 పురాణకాలక్షేపం. 8.00 ఈనాటి పుస్తకం. 8.05 చిత్రతరంగిణి. 8.15 సమస్యాపూరణం. 8.30 జానపదగేయాలు. 9.15 భారతభారతి 9.30 హరికథాగానక్షేపం.

హైదరాబాదు—ఎ

ఉ॥ 7.15 అమరవాణి 7.40 సుప్రభాతం. 7.45 వార్తలు 8.00 ఇ. నాగరాజు 9.30 మీకుకోరినపాటలు. 1.10 చిత్రగీతం 2.10 కాలక్షేపం. 3.00 విజయవాడవారి వా॥ 5.30 వి॥హెచ్. భీమశంకరరావు. గాత్రం. 6.30 గ్రామసీమల 6.35 మాటా-మంతి. 7.15 ఇట్లు-వారిని 7.45 ఈ మాటపుకాదు: ఎన్. వి. రాజ్యలక్ష్మి. 8.00 వాద్యసంగీతం. 8.15 వికాస తరంగిణి 8.30 జానపదగేయాలు 8.45 లలితతరంగిణి. 9.15 రాంగోపాల్. 9.30 విజయవాడవారి.

హైదరాబాదు—బి

ఉ॥ 7.05 హిందుస్థానీ సంగీతం 7.50 సమకాలీన 8.00 వార్తలు. 8.00 ఎన్. గజ్జల ఖ్యాలియా. 9.30 జవ్వాంకేలియే. 10.00 వి॥హెచ్. భీమశంకరరావు: గాత్రం. మా॥ 2.20 పూలకుడుకియా. 3.30 జవ్వాంకేలియే. వా॥ 5.00 కన్నడ సంగీతం. 6.10 ఇంద్రధనుస్సు: 7.05 జానపదగేయాలు 8.05 వర్గం. 8.35 మరాఠీ సంగీత్ 9.00 రాగరంజని.

మద్రాస్—ఎ

ఉ॥ 6.30 వార్తలు. 7.35 మిల్లిపై 8.00 రామ్నాథ్ కృష్ణన్: గాత్రం. 9.30 పిల్లల పాడవోమే. 9.45 తిరైగానం. 10.00 పరిక్కర్: గాత్రం. 10.02 వి. ముత్తయ్య: వీణ మా॥ 12.02 తిరైగానం. 1.00 ఇళయరాజా. 1.30 అరియకుడి అరియకుడి 2.10 సిదువరి సోలై: పిల్లలకు. 3.00 నాటకం. 4.02 విదుచి తెట్టై. 5.20 గీతం. 5.30 కార్మికుల కార్యక్రమం. 6.15 ప్రసంగం 8.00 సంగీతం 8.30 వర 8.45 నాదస్వర: రఘు రవి: వేణువు 9.15 టి. ఎం. త్యాగరాజన్: గాత్రం 10.30 మీరా ఎస్. సుబ్బులక్ష్మి: గాత్రం.

మద్రాస్—బి

ఉ॥ 7.15 లలితమంగళక్షేత్ర: భక్తిగీతాలు 7.30 కళారంగం 8.10 అబద్ధపుపు. మా॥ 1.30 పాశ్చాత్యసంగీతం. 1.30 పర్వేనం 23: నాటిక.

న్యూఢిల్లీ జాతీయ ఈత పోటీలు: బెంగాల్ క్రీడాకారులచే ఐదు కొత్తరికార్డులు

న్యూఢిల్లీ, జూన్ 6— ఇక్కడ ప్రారంభమైన జాతీయ ఈత పోటీలలో నిన్న శనివారం జరిగిన ఐదు కొత్త రికార్డులు నమోదయ్యాయి. బెంగాల్ కు చెందిన ఈతగాళ్ళు అయిదు కొత్త రికార్డులు నెలకొల్పారు.

రాజస్థాన్ కు చెందిన గ్లెండా డిసౌజా 400 మీటర్ల వ్యక్తిగత ఫ్రీస్టైల్ గూడ్ పోటీలలో, వంద మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో కొత్త రికార్డులు నెలకొల్పింది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అధీన భారత క్రీడామండలి నిర్వహిస్తున్న రూపొందించిన అయిదు అంశాల మార్గదర్శకానికి మార్గాలను స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీలో ఆమోదించింది.

సోవియెట్ చదరంగం క్రీడాకారుని మృతి

మాస్కో, జూన్ 6— సోవియెట్ గ్రాండ్ మాస్టర్ పాల్ కర్స్ నిన్న హృద్రోగంతో మరణించినట్టు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది. ఆయన వయసు 59 సంవత్సరాలు. కర్స్ మూడుసార్లు సోవియెట్ చదరంగం చాంపియన్ గా గెలుపొందారు.

సర్వీసెస్ జట్టుకు కుస్తీ ఛాంపియన్ షిప్

పూనా, జూన్ 6— ఈ ఏడాది క్రికెట్ ఛాలెంజింగ్ టీమ్ చాంపియన్ షిప్‌ను సర్వీసెస్ జట్టు కిందటిసారి కంటే ఈ సారి కూడా గెలుచుకుంది. భారత కుస్తీ సమాఖ్య నిర్వహిస్తున్న ఈ పోటీలు నిన్న అధికారికంగా ఇక్కడ ప్రకటించారు.

కోయంబత్తూరులో సంజప్ప స్మారక ఫుట్‌బాల్ పోటీలు

కోయంబత్తూరు, జూన్ 6— ఇక్కడ 64 సంవత్సరాలు జరుగుతున్న సంజప్ప స్మారక ఫుట్‌బాల్ పోటీలలో నిన్న రెండవ రౌండ్ మ్యాచ్‌ల రాజస్థాన్ పోలీసు జట్టు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు జట్టు మధ్య పోటీ డ్రా అయ్యింది.

మహిళల జూనియర్ జాతీయ హాకీ పోటీలు

అహ్మదాబాద్, జూన్ 6— ఇక్కడ జరుగుతున్న 12 వ జాతీయ మహిళల జూనియర్ హాకీ పోటీలలో నిన్న పంజాబ్ జట్టు తండీపూర్ జట్టును ఓడించి ఫైనల్స్ కు చేరుకుంది.

వరల్డ్ కప్ క్రికెట్ పోటీలో బ్రిజేష్ పటేల్ సెంచరీ

లండన్, జూన్ 6— గత శనివారం ఇక్కడ ప్రారంభమైన వరల్డ్ కప్ క్రికెట్ పోటీలలో వర్సస్టైర్ కంట్రీ క్రికెట్ చాంపియన్స్‌తో జరిగిన ఆటలో ఇండియాకు చెందిన శ్రీ బ్రిజేష్ పటేల్ వంద పరుగులు చేసి ఇండియాకు ఆరు వికెట్లు విజయం సాధించారు.

ఇంగ్లండ్, న్యూజిలాండ్, తూర్పు ఆఫ్రికాల గ్రూపులో వున్న ఇండియా ఇప్పటివరకు చేరుకోడానికి తమకున్న అవకాశాలను క్రికెట్ పండితులు అంచనా వేశారు. అయితే బ్రిజేష్ వింతువల్ల ఇండియా జట్టుకు స్థైర్యం పెరిగింది.

బౌలింగ్ విషయంలో మదన్‌లాల్ విశిష్టమైన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

శ్రీ రామ్‌సింగ్ మృతి

న్యూఢిల్లీ, జూన్ 6— ఇంగ్లీష్ వారి పత్రిక "టాట్" సంపాదకుడు శ్రీ రామ్ సింగ్ హృద్రోగంవల్ల నిన్న అందుకు ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 64 సంవత్సరాలు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి హైదరాబాద్‌లో సన్మానం

ఈ నెల 14 వ తేదీన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— రెండు జాతులుండే దుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశంకరరావు చవాన్ ఇక్కడికి వచ్చి నిన్నటి ఈ నెల 14 వ తేదీన అయ్యకు సన్మానం జరుగుతుంది.

శ్రీ వి.బి. చవాన్ ఈ నెల 14 మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడికి అయిన వస్తారు. సన్మాన సభ గాంధి భవన్‌లో ప్రకాశం హాలులో ఆ రోజు సాయంత్రం 5.30, 8.30 గంటల మధ్య జరుగుతుంది. శ్రీ పి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహిస్తారు. సన్మాన సభలో శ్రీ గోపాలరావు ఎర్రోపే కూడా ఈ సన్మాన సభలో పాల్గొంటారు.

మరాఠి ఉర్దూ గుజరాతి భాషానవరూపాలు ఏర్పాటుచేసే సభలో శ్రీ చవాన్ ఈ నెల 15 న పాల్గొంటారు. స్థానిక కేంద్రపాలిత సంస్థ ఎన్నికలు జరిపే సన్మానానికి కూడా అయన హాజరవుతారు. అందువల్ల ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు గ్రంథాలయోద్యమం నాయకులలో ఒకరు అయిన శ్రీ కోదాటి నారాయణరావు షష్టిపూర్తి ఉత్సవాలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారు.

ఎరువుల కార్పొరేషన్ పునర్వ్యవస్థీకరణపై త్వరలో నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6— ఎరువుల కార్పొరేషన్‌ను చక్కని పద్ధతిలో ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించగలదని పెట్రోలియం, రసాయనిక పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడ అన్నారు.

వివిధ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, మూడు నాలుగు వారాలలో ప్రభుత్వం మరి నిర్ణయం గైకొనగలదని ఆయన వివరించారు.

ఎరువుల కార్పొరేషన్‌ను ప్రభుత్వం రద్దు చేస్తుందన్న వార్తలను ఖండించడానికి లేదా ధృవపరచడానికి ఆయన నిరాకరించారు.

నిరాశవాణి

త్రిపుర

ఆగర్తలా

ఉ॥ 6.05 భక్తిరంజని. 7.15 అమరవాణి సంస్కృతకార్యక్రమం. 7.30 వార్తలు. 7.35 ఆరోగ్యం. 7.40 హిందీ పాఠం. 8.20 బొమ్మరిల్లు. 9.10 మందరపల్లి సూర్యనారాయణమూర్తి: క్లారినెట్. మా॥ 11.45 చిత్రతరంగిణి. 12.00 దర్శనం దేవాలయం. 12.40 కార్మికుల కార్యక్రమం. 1.20 చిత్రతరంగిణి. 1.30 రంగవలి. 2.10 దాసరి కృష్ణమూర్తి: గాత్రం 3.00 వార్తలు. సా॥ 5.30 హైదరాబాదు వార్తలు 6.20 కబుర్లు. 6.30 యువవాణి 7.15 లలితగీతాలు. 7.45 పురాణకాలక్షేపం. 8.00 ఈనాటి పుస్తకం. 8.05 చిత్రతరంగిణి. 8.15 సమస్యాపూరణం. 8.30 జానపదగేయాలు. 9.15 భారతభారతి 9.30 హరికథాగానక్షేపం.

పుదుచ్చేరి

పాండిచేరి

ఉ॥ 7.15 అమరవాణి 7.40 సుప్రభాతం. 7.45 వార్తలు 8.00 ఇ. నాగరాజు 9.30 మీకుకోరినపాటలు. 1.10 చిత్రగీతం 2.10 కాలక్షేపం. 3.00 విజయవాడవారి వా॥ 5.30 వి॥హెచ్. భీమశంకరరావు. గాత్రం. 6.30 గ్రామసీమల 6.35 మాటా-మంతి. 7.15 ఇట్లు-వారిని 7.45 ఈ మాటపుకాదు: ఎన్. వి. రాజ్యలక్ష్మి. 8.00 వాద్యసంగీతం. 8.15 వికాస తరంగిణి 8.30 జానపదగేయాలు 8.45 లలితతరంగిణి. 9.15 రాంగోపాల్. 9.30 విజయవాడవారి.

కిలోమీటర్ తేడాతో ఆర్యభట ఉనికి

బెంగుళూరు కేంద్రం కనుగొనగలదట

న్యూఢిల్లీ, జూన్ 6— బెంగుళూరులోని మినవ్ కంట్రోల్ కేంద్రం ఆర్యభట ఉపగ్రహం ఎంతదూరంలో ప్రయాణం చేస్తున్నదో ఒక కిలోమీటర్ తేడాతో చెప్పగలదని ఆ కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ ఎ. ఎస్. ప్రకాశరావు మొన్న ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

ఉపగ్రహం సెకనుకు ఏడు కిలోమీటర్ల వేగంతో వెడుతున్నప్పుడు అది ఎంత దూరంలో వున్నదో చెప్పగల్గడం విశేషమని ఆయన అన్నారు.

ఉపగ్రహం నుంచి విడిపోయిన 15 వేల "పేలలు" బెంగుళూరు కేంద్రం రికార్డు చేయగలదని ఇంటర్నేషనల్ విధానం అధినేత శ్రీ డి. వి. రాజు అన్నారు.

ప్రయోగాలలో విద్యుత్తుకు వైపల్యం వల్ల ఉపగ్రహానికి ఎట్టి ప్రమాదం వుండదని ప్రొఫెసర్ డి. రెడ్డి శ్రీ యు. ఆర్. రావు చెప్పారు.

రెండు నెలలో రెండవ ఉపగ్రహం సమానాను రూపొందించడం జరుగుతుందన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రికి హైదరాబాద్‌లో సన్మానం

ఈ నెల 14 వ తేదీన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6— రెండు జాతులుండే దుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశంకరరావు చవాన్ ఇక్కడికి వచ్చి నిన్నటి ఈ నెల 14 వ తేదీన అయ్యకు సన్మానం జరుగుతుంది.

శ్రీ వి.బి. చవాన్ ఈ నెల 14 మధ్యాహ్నం 12 గంటలకు ఇక్కడికి అయిన వస్తారు. సన్మాన సభ గాంధి భవన్‌లో ప్రకాశం హాలులో ఆ రోజు సాయంత్రం 5.30, 8.30 గంటల మధ్య జరుగుతుంది. శ్రీ పి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహిస్తారు. సన్మాన సభలో శ్రీ గోపాలరావు ఎర్రోపే కూడా ఈ సన్మాన సభలో పాల్గొంటారు.

మరాఠి ఉర్దూ గుజరాతి భాషానవరూపాలు ఏర్పాటుచేసే సభలో శ్రీ చవాన్ ఈ నెల 15 న పాల్గొంటారు. స్థానిక కేంద్రపాలిత సంస్థ ఎన్నికలు జరిపే సన్మానానికి కూడా అయన హాజరవుతారు. అందువల్ల ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు గ్రంథాలయోద్యమం నాయకులలో ఒకరు అయిన శ్రీ కోదాటి నారాయణరావు షష్టిపూర్తి ఉత్సవాలలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారు.

ఆంధ్ర ప్రదేశ్ కి చెయిర్మన్ శ్రీ కె. కె. బిర్లాయిల్ ఇచ్చిన ప్రథమ పుస్తిక చి॥ సౌ॥ శారదమ్మ శ్రీ తుమ్మలపల్లి పరిపూర్ణనాథ్ పుస్తకాలు చి॥ సౌ॥ పి. కోటేశ్వరరావుకు ఇచ్చి మే 27 వ తేదీన వివాహ మహోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ఇటీవల హైదరాబాద్ క్లబ్‌లో జరిగిన విందుకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రత్యేకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు

జూన్ నుంచి చదివారా?

జయశ్రీ సచిత్ర మాస పత్రిక

ప్రముఖ రచయిత శ్రీ రావులపాటి సీతారామారావు
అపూర్వ సృష్టి

ఊరు మారిపోయింది!
క్రొత్త సీరియల్ ప్రారంభం

గోవిందరాజు సీతాదేవి, యామిని సరస్వతి, ఆరేటి నాగమణి, రామచంద్రమౌళి, పన్నాల సుబ్రహ్మణ్యభట్లు, జె. బాపురెడ్డి, ఎల్. మాలకొండయ్య, గంధం జోయెల్, సి. హెచ్. మధు, రాజపుత్ర శ్రీరామ్‌సింగ్ మున్నగువారి రచనలతో,
ఆకర్షణీయమైన ముఖచిత్రంతో వెలువడింది!

పేజీలు: 120 వెల: 2 రూపాయలు

యువరచయితల రచనలప్రోత్సాహానికి జయశ్రీ ఎప్పుడూ ఆహ్వానం పలుకుతుంది!

నిర్యాణము
మా తండ్రిగారైన
శ్రీ దండా పుల్లయ్యగారు
వర్సెట్, రాజేశ్వరపురం
ది. 31-5-75 రా॥ 7-30 లకు దివంగతులైరి. పెద్దకర్మ ది. 12-6-75 రాజేశ్వరపురంలో స్వగృహమందు జరుగును. కావున బంధు మిత్రులకు తెలియజేయుటమైనది

కుమారులు, కుమార్తెలు.

నూజివీడు గ్రామ పంచాయతి కార్యాలయము

టెండరు నోటీసు Roc No 95/75 A!

కృష్ణాజిల్లా నూజివీడు గ్రామ పంచాయతీకి ఈ క్రింద తెలిపిన పనులకు బ్యూటిలైట్లు మొదలు పనులు చేయుటకు టెండర్లు ది. 17-6-75 న తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలవరకు పంచాయతీ రిజిస్ట్రేటివ్ ఆఫీసరుగారికి గాని లేక వారిచే అనుమతి పొందినవారికిగాని టెండర్లు పెండర్లు స్వీకరించబడి అదేరోజు 2.30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదారులు నిర్ణయించిన ధరావతు అన్నవి చెల్లించి టెండరు వేసినవారు తమ టెండర్లు దాఖలు చేయవలయును. నిర్ణయించిన ధరావతు చెల్లించని టెండర్లు పూర్తిగా నిరాకరించబడును. మరియు పరిశీలనకు తీసుకొనబడవు. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును. పనులు 1 నుండి 3 వరకు రోడ్డు పనులు చేసినవారికి ఎంచాయితీ కడుపు తగినంగా వున్నప్పుడే బిలు మొత్తములు చెల్లించబడును. మరియు ఆ పనులు పెండరు వరకు లోపల మాదిరిగా కొలవరిమితిలోపల పూర్తి చేసి అప్పగించబడును.

మరియు కంపోస్టు పాటలు 18-6-75 న తేదీ సాయంత్రం 2.30 గంటలకు జరుపబడును. పాటలలో పాల్గొనువారు మరియు లోపడి ధరను చెల్లించి పాడుకొనవలయును.

క్ర సం.	వివరములు	ఎస్టిమేటు	ఎదావతు
1)	1. హైస్కూలు గేటు ఎదుట నుంచి కొండయ్యగారి స్థలం వరకు తారురోడ్డు వేయుట.	రు. 18 000/-	రు. 900/-
	2. శ్రీ వెంకటేశ్వరకోవిల నిధి తారురోడ్డు వేయుట	18.600/-	930/-
	3. పోస్టుఆఫీసు నిధికి తారురోడ్డు వేయుట	16 000/-	800/-
2)	4-0 ట్యూబులైట్లు సప్లయి చేయుట.		100/-
3)	ఇనుప గింకలు యాలై సప్లయి చేయుట		60/-
4)	రబ్బిషు కాల్చుకు ఎర్రమట్టి సప్లయి చేయుట.		20/-
5)	కంపోస్టు పిట్టం పాటలు. మరియు న్యూసెన్సు పిట్టం.		

NB— పైవస్తువులు సప్లయిచేసిన వారికి వంద్రాయితీలో నిధుల పుర్నప్పుడు బిల్లు ఇవ్వబడును ఇందుకు లోపడి పెండర్లు దాఖలు చేయవలయును.

(సం) యం. సూర్యనారాయణమూర్తి,
స్పెషల్ ఆఫీసరు. నూజివీడు.

నివేదన
ఫిలెక్జియా, హంగేరీ.



ఇప్పుడు
గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్
ద్వారా 1½ రెట్లు పెద్దవి,
విత్తనములులేని ద్రాక్ష
ఉత్పత్తి చేయండి.

గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ ఒక అత్యావశ్యకమైన సహాయక పదార్థము. ఇది విత్తనములు లేని, సమాంతంగా వుండే సైజు కన్న 1½ రెట్లు పెద్ద ద్రాక్ష పండ్లను వుత్పత్తి చేస్తుంది. అంతేగాక, ద్రాక్ష పండ్లు తీపిగా, వుత్తమంగావుంటు తుంది.
గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ ఫిలేక్జియా, హంగేరీలలో విస్తృత పరిశోధన వల్ల తయారు చేయబడి, ద్రాక్ష తోటల వ్యవసాయ దారులకు, నాణ్యతలో ఎలాంటి దెబ్బ లేకుండా, అధిక దిగుబడి పొందటానికైన ఒక చక్కని వరప్రసాదము.
ఆకుపచ్చ లేబిల్ గల గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ వాడి అధిక దిగుబడి, హెచ్చు లాభాలు పొందండి.
అధిక వివరములకు సంప్రదించండి:
ఇండియాలో మా అధీకృత ప్రతినిధులు:
శ్రీ. ఎన్. కె. మెహ్రా
64, మహావీర్ బిల్డింగ్, మాటుంగ (సెంట్రల్ రైల్వే), బొంబాయి-19.
తయారు చేయు వారు: ఫిలెక్జియా వెటర్నరీ బయోలాజికల్స్ అండ్ ఫీడ్ సప్లిమెంట్స్ లిమిటెడ్, బుడాపెస్ట్ ఎక్స్, జల్లాన్ యు 5, హంగేరీ.
ఎగుమతిదారులు: మెడిమాక్స్
హంగేరియన్ ట్రేడింగ్ కంపెనీ ఫర్ ఫార్మాసిటికల్ ప్రొడక్ట్స్,
బుడాపెస్ట్ పి. ఒ. బి. 126.

గిబరెలిన్
గిబరెలిక్ ఏసిడ్

JAISONE 4184-MAD

మీ అభిమాన తారలు,
హాస్యనటుడు రాజబాబు
నటీమణి రోజారమణి,
లక్కీ నంబర్లు తీయుదురు

ఆరవ డ్రా 13-6-75
సాయంకాలము 6 గంటలకు
రాజమండ్రిలో

రు. 6,94,000
8238
బహుమతులతో

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఉత్తమ చిత్రాలు . ఎప్పటికీ ఉత్తమ చిత్రాలే!
అని ఋజువు చేసిన అపూర్వ వర్ణచిత్రం !

తప్పక చూడండి!
కృష్ణ మూవీస్ జయప్రద పిక్చర్స్
పండంటి కాపురం
అన్నపూర్ణ
బాలాజీ, హనుమంతరావు
కృష్ణంరాజు, జయప్రద, లక్ష్మీకాంత్
పూర్ణా లిమిటెడ్

కసుపడుటలేదు

నా పేరు అల్లుడు పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు (రంగ్రి) రామయ్య 3-4 రోజులనుంచి ఇంటినుంచి మతి స్థిమితములేక ఇంటినుండి వెళ్ళియున్నాడు. కానీ ఎక్కడ అయినను కనుపించిన ఈ అడ్రసు వారికి తెలియపరచవలయును. వయసు సుమారు 21 సంవత్సరాలు ఎత్తు 5 అడుగులు, ఎర్రగావుండును, కొద్దిగా బొద్దుగా వుండును.

శ్రీ నరసింహ చేనేత వస్త్రాలయం
కాపరి - ట్రంకుబొడ్డు, నెల్లూరు జిల్లా.

అన్ని నొప్పులు ఒకే "గైడు" లో!
* మూల్యాంక పద్ధతి
* సోషల్ రికార్డు
ప్రత్యేకముగ చేర్చబడిన "గైడ్సు"

శ్రీ గిరిజా గైడ్సు
పిల్లల పాలిటి కల్పతరువు :
రచన: శ్రీ బి. శోభనాచలం
వెల : 3వ తరగతి రు. 2-50; 4వ తరగతి రు. 2-75,
5వ తరగతి రు. 3-50
ప్రచురణ : శ్రీ గిరిజా పబ్లికేషన్సు, విజయవాడ-1

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక చదవండి

తప్పక చూడండి!
అన్నదమ్ముల సినిమా ఇంటర్నేషనల్
అమ్మాయిల శపథం
దర్శకత్వం: డి. వెంకటేశ్వర్లు - బాలకుమారతనయ. నిర్మాత: జి. విజయశేఖర్ గిరిరావు

అన్నీ సమస్యలే!
మీ చిరాకులు
పరాకులు
మర్చిపోయి
హాయిగా నవ్వడానికి
ఆనందించడానికి
చూడండి!
ఆంధ్ర-తమిళ సోదరయుగళ
నైజాం విజయా సురేష్ పిక్చర్స్

ఒకప్పుడు మద్యపాన నిషేధం కోసం నాతల్లిదండ్రులు సత్యాగ్రహం చేసి జైలు కెళ్ళారు! ఇప్పుడు నేనీ జైల్లో ఇరుక్కోవాలంటే అదోలా వుందండీ!...

అప్పుడు సత్యాగ్రహం చేసిన వాళ్ళ వారసులే ఇప్పుడు...?! కాలంతోపాటు మనం మారాలి!

ఈ మధ్య ఇంత మంచి కథా చిత్రం రాలేదు! అంటున్నారు! చూడండి!...

అనిల్ ప్రొడక్షన్స్
సంసారం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత-దర్శకుడు:
తాతినేని ప్రకాశరావు
ఎన్.టి.ఆర్. తారకరామ నైజాం శ్రీతారకరామ నిజెటివ్స్ వారు

రు. 30,000
విలువగల
బంగారపు నగలు
ఉచితం

చర్మ వ్యాధులకు
డాక్టర్లచే సిఫారసు చేయబడినది
MEDIMIX
మెడిమిక్స్
ఔషధ
సబ్బు

మెడిమిక్సు
బహుమానములు!
- బహుమానపు కాగితములు మెడిమిక్సు సబ్బుల యొక్క పై కాగితము లోపల పెట్టబడి యుండును.
- మీరు చేయవలసినది మీకునగా, బహుమానపు కూపనులను, సేకరించి యా క్రింద నుదహరించిన విలాసమునకు పంప గోరినాము.
- మీరు 5 కూపనులను పంపిన యెడల 1/4 సవరపు బంగారము పుంగరమును బహుమతిగా పొందుదురు.
- 7 కూపనులను పంపిన ఎడల 3/4 సవరపు బంగారు పుంగరమును గాని చెవి రింగులను గాని పొందుదురు.
- 9 కూపనులను పంపిన యెడల 1 సవరం బంగారపు పుంగరమును గాని చెవి రింగులను గాని పొందుదురు.
- 15 కూపనులను సేకరించి పంపిన యెడల 2 1/2 సవరపు ఒక జత గాజులను గాని బంగారపు నొలను గాని పొందుదురు.
- 25 కూపనులను పంపిన యెడల 4 1/2 సవరపు బంగారము నెక్లెసు గాని రు. 2000/- సగడు గాని బహుమతి పొందుదురు.
- పై నుదహరించిన బంగారపు బహుమతులన్నియు పిసలయిన 22 కారెట్ల బంగారము - తాను చేయబడిన స్వచ్ఛతా హామీపత్ర కాని యివ్వబడును. అన్ని బహుమతులను రిజిష్టర్డు పోస్టులో పంపబడును. వేర కూపనులు చేరిన 30 రోజులలోగా నాకడకు వచ్చి పొందవచ్చును.
- ఈ బహుమతి పథకము 31-1-1976 వరకు యుండును
- కూపనులను M/s. చోళయిల్ ఫార్మాసిటికల్స్, 1, పళయకార వీధి, మద్రాసు-23 కు రిజిష్టర్డు పోస్టులో పంపవలెను.
- బహుమతులయొక్క కుదిరిన నిర్ణయము చోళయిల్ ఫార్మాసిటికల్సు వారియొక్క నిర్ణయమే.

మెడిమిక్సు విశిష్టమైన టాయిలెట్ సబ్బు
చర్మమునకు అందమును హామీనిచ్చును
- తామర
- తీట
- మంగలిగజ్జి
- దాకలిగజ్జి
- చెమటకాయలు
- మొటిమలు
- తెల్లపొడ
- నల్లపొడ

SUBHODAYA
CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakara Street, Madras-600 023.

6 వ వారం
ఏ.వి.యం. నీజర్ సమర్పించు
మారుతీ ప్రొడక్షన్స్
బాబు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు బి.ఎ
నిర్మాత: ఏ. యత్. కుమార్ బి.ఇ.

5 వ వారం
భార్య భర్త, తల్లి తనయుడు, గురువు శిష్యుడు
భగవంతుడు భక్తుడు - సకలచరాచర సృష్టి
ప్రేమను బంధంతోనే వర్ణిల్లుతోంది - ఇదిసత్యం - ఇదినిత్యం అని చాటిన చిత్రం.
P.S.R. పిక్చర్స్ వారి
మాయా మచ్ఛీంద్ర
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: స్పెషల్ ఎఫెక్ట్స్: బాబూభాయి మిస్త్రీ
నిర్మాత: పంజల సుబ్బారావు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Naria Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.